# పాట-మాట

- ఉపద్రష్ట సాయి

డిసెంబర్ ముప్పై ఒకటో తారీఖు - సమయం రాత్రి పదకొండు గంటలు. అవతల చీకటి తెరలు, మంచు పొరలు. కానీ ఆ స్టార్ హోటల్ సెంట్రల్ హాల్లో మాత్రం వెచ్చని వాతావరణం. మసక మసక చీకట్లో మృదు మధురమైన సంగీతం ఒక వైపు. విదేశీ మత్తు పానీయాలు మరో వైపు. గడుస్తున్న ప్రతిక్షణం ప్రేక్షకులను వినోదంలో ముంచెత్తుతూ వుంది. పదకొండుకూ, పన్నెండుకూ మధ్య జరిగే ఆ గంట అతి విలువైన గంట.

ఆ గంట గడిస్తే ఒక సంవత్సరం ముగిసిపోతుంది. మరో సంవత్సరం జన్మిస్తుంది. ఆ మరో సంవత్సరం పుట్టుక కోసం అనుభవిస్తున్న ప్రసవ వేదన ఆ గంట. పుట్టేప్రతి కొత్త శిశువు మీద కన్నవారికి ఎన్నో నమ్మకాలు. అలాగే పుట్టే ప్రతి కొత్త సంవత్సరం మీదా అందరికీ వందల నమ్మకాలు. అవి ఎంత వరకు నిజమవుతాయో నిర్ణయించేది కూడా కాలమే.

చేతులు పైకి లేవడం; క్రిందికి దిగడం, గొంతు నిండా మత్తు పదార్థం దిగడం జరుగుతూంది. అందరూ ఊహా జగత్తులో విహరిస్తున్నారు.

పాత సంవత్సరంలోని చేదును మరిచిపోతూ కొత్త సంవత్సరంలోని తీపిని ఊహిస్తూ గడుపుతున్నారు అందరూ.

హాలు మధ్యలో ఎత్తయిన ఫోమ్ దివాను మీద హుందాగా కూర్చుని గజల్స్ పాడుతున్న ఆనంద్ మనసు మాత్రం ఆవేదనతో నిండిపోయింది. తన పాటకు అందరూ తన్మయులైపోతున్నా తన మనసు మాత్రం అక్కడ లేదు. పెదాలు కదులుతున్నాయి యాంత్రికంగా. అంతే. తను తొడుక్కున్నది అద్దె లాల్చీ. పూసుకున్నది అరువు సెంటు. అయినా గొప్పగా కనిపిస్తున్నాడు. భగవంతుడు తనకు ప్రసాదించిన వరం ఆకర్షణీయమైన విగ్రహం. దానికి తోడుగా తన గాత్రం. ఆ రెండూ కలిపి తన సంపాదనకు మూల ధనాలయ్యాయి. గాయకుడుగా రాణించాలని, చిత్రసీమలో ప్రవేశించాలని, ఎన్నో ఆశలతో వచ్చిన ఆనంద్ ఆశయాలు పగిలిన అద్దపు ముక్కలైనప్పుడు, జీవనాధారానికి దారి చూపించింది సీతారాం అనే తన స్నేహితుడు. స్టార్ హోటల్స్‌లో గజల్స్ పాడడం మూలాన కొంత డబ్బు సంపాదించేవాడు ఆనంద్. కానీ ఆ ఆదాయం శాశ్వతం కాదు. కాంట్రాక్ట్ అయిపోతే మళ్ళీ మరో హోటల్లో అవకాశం వచ్చేదాకా కష్టపడాలి. అప్పులు చెయ్యాలి. కొత్తగా మళ్ళీ ఎవరైనా అవకాశమిచ్చినప్పుడు తన సంపాదన అప్పులు తీరడానికే సరిపోతుంది.

భార్యా బిడ్డలను పాట పాడి సంతోష పెట్టలేదు. వాళ్ళ అవసరాలు తీరితేనే వాళ్ళకు సంతోషం. తన పాట లోకానికి ... తన సంపాదన కుటుంబానికీ.

అందరికి లాగానే తనకు కూడా ఈ రోజు డిసెంబర్ ముప్పై ఒకటో తారీకు. అందరి లాగానే తనుకూడా తన బాధలు, కష్టాలు మరిచిపోవాలనుకున్నాడు. కానీ ఎంత సేపీ ఆనందం, ఈ సంతోషం? కొన్ని గంటలు మాత్రమే. అర్థరాత్రి పన్నెండు గంటలు దాటగానే వినబడే చప్పట్లు ఈలలు, కేకలు మర్నాడు ఉదయం చల్లబడిపోతాయి.

మిథ్యలోంచి మళ్ళీ నిజంలోకి నడక ప్రారంభం గజల్ పాడుతున్న ఆనంద్ కళ్ళెదుటే కనిపిస్తున్నారు భార్య బిడ్డలు. ఎదురు గుండా కూర్చున్న ప్రేక్షకులెవ్వరూ కనిపించడం లేదు. అందరూ ఎంతో సంతోషంగా వున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే 'మూడ్' వారిది. ఆనంద్‌కు మాత్రం కొత్త సంవత్సరం రాకపోతేనే మంచిదనిపిస్తూంది.

మరో గంట గడిస్తే జనవరి ఒకటవ తారీఖు. ఆనంద్ మూడు నెలల కాంట్రాక్ట్ డిసెంబర్ ముప్పై ఒకటవ తేదీతో ముగిస్తుంది. రేపటి నుంచీ మళ్ళీ సమస్యలు ప్రారంభమవుతాయి. సమస్యలతో ప్రారంభమయ్యే కొత్త సంవత్సరం రాకుండా వుంటేనే బాగుంటుందనుకున్నాడు ఆనంద్.

ఇంటి అద్దె ... స్కూలు ఫీజులు ... బియ్యం పప్పులు ఒక్కటొక్కటే గుర్తుకు వస్తున్నాయి అతనికి. పేదరికపు ఊబిలో కూరుకుపోతున్నట్లు బాధ. ''ఎన్ని గజల్స్ పాడాడు! ఎన్నెన్ని సభల్లో పాడాడు! ఎందరికి మానసోల్లాసాన్ని కలిగించాడు కానీ తన జీవితంలో మాత్రం మధుర సంగీతం వినిపించడం లేదెందుకో!!! అనుకున్నాడు.

పాట ముగిసినప్పుడల్లా చప్పట్లు వినిపిస్తున్నాయి.

అప్పుడు గుర్తుకు వచ్చింది ఆనంద్‌కు.

డిసెంబర్ ముప్పై ఒకటవ తారీఖు, భార్య భారతి పుట్టిన రోజు. ఎంత పేదరికం అనుభవిస్తున్నా తన భార్య పుట్టిన రోజునాడు ఆమెతో సంతోషంగా గడపలేక పోతున్నాననే భావం ఆనంద్ గళాన్ని మూగవోయేలా చేసింది.

అందరూ ఆనందించే ఆ రాత్రి తన భారతి అక్కడ! తానిక్కడ! తమ ఎడబాటును పూర్తి చేసేది డబ్బు. ఆ డబ్బు కోసమే కదా తను

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్



రాత్రనకా పగలనకా కష్టపడేది. నిజానికి ఆ రాత్రి కూడా భార్యకు దూరంగా, ఎందరి ఆనందం కోసమో కష్టపడడం కూడా కేవలం డబ్బు కోసమే.

ఈ మిథ్యా ప్రపంచంలో ఒకరి సంతోషం వెనక మరొకరి విషాదం కూడా వుండే సందర్భా లున్నాయనడానికి ఆనంద్ జీవితం ఒక ఉదాహరణ.

భారతి ఇంట్లో పడక్కుర్చీలో కూర్చుని చాప మీద నిద్రపోతున్న పిల్లల కేసి చూస్తూంది."పాపం ... ఈ పసివాళ్ళకు కొత్త సంవత్సరం, పాత సంవత్సరం అంతా ఒక్కటే ..!! అనుకుంది."తన పుట్టిన రోజునాడు కూడా ఒంటరి తనమే మిగిలింది'' అనుకుంది భారతి.

మామూలు రోజుల్లో అవకాశాలు లేక ముఖ్యమైన రోజు తనతో లేక భర్త పడుతున్న బాధ భారతికి తెలుసు.

కొత్త సంవత్సరం పుట్టింది.

చీకటి పొరలు తొలగి పోయాయి.

అబార్షన్ కోసం వచ్చిన అమ్మయితో ''ఎందుకమ్మా అంత తొందరపడ్డావు? ఇలా జరిగితే నీకు పెళ్ళి ఎలా అవుతుంది?'' అడిగాడు డాక్టర్.

''నేను ప్రేమిస్తున్న అబ్బాయి మెడికల్ రిప్రజెంటేటివ్ అని, అతనికి 'శాంపిల్' ఇచ్చే అలవాటుంటుందని నాకు తెలిసే సరికి జరగకూడనిది జరిగిపోయింది డాక్టర్."

- జి. మానస

నీరసంగా అలిసిపోయి ఇంటికి తిరిగి వచ్చిన ఆనంద్ ''సారీ! భారతీ ... నీ బర్త్‌డే...'' అంటున్న భర్తతో చిరునవ్వు నవ్వుతూ.

''మనం తెలుగు వాళ్ళమండి. తిథి, నక్షత్రం ప్రకారం చేసుకోవాలి ... మన కొత్త సంవత్సరం ఈ రోజు కాదండీ ... ఉగాది నాడు'' అంది.

భారతి ఎంత తెలివైనది. గుండె నిండా బాధ వున్నా ఎంత తేలిగ్గా తనకు ఉపశమనం కలిగించింది ... తన పాటకన్నా ఆమె మాట ఆనంద్‌కు ఆనందాన్ని కలిగించింది.